అభివృద్ధి పనుల ప్రారంభం

కీసర: నాగారం మున్సిపాలిటీ పరిధిలోని వివిధ వార్డుల్లో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులను చేపడుతున్నామని మున్సిపల్ చైర్మన్ కొౌకుట్ల చంద్రారెడ్డి అన్నారు. బుధవారం 6, 7వ వార్డుల పరిధిలోని శిల్పానగర్ కాలనీలో సుమారు రూ. 20 లక్షల మున్సిపల్ నిధులతో చేపట్టనున్న పార్కు ప్రహరీ నిర్మాణ పనులను వైస్ చైర్మన్ బండారి మల్లేష్‌యాదవ్‌తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మున్సిపాలిటీ పరిధిలోని 20 వార్డుల్లో నాలుగున్నర ఏళ్ల కాలంగా పెద్ద ఎత్తున మున్సిపల్ నిధులు, ప్రభుత్వ గ్రాంట్ల నిధులతో అభివృద్ధి పనులు చేపట్టి ప్రజలకు మేలు చేయడం జరిగిందన్నారు. మున్సిపల్ కమిషనర్ రాజేంద్రకుమార్, కౌన్సిలర్లు గూడురు సబిత అంజనేయులుగౌడ్, కొౌకుట్ల అనంతరెడ్డి, డీఈఈ సుదర్శనం, రఘు తదితరులు పాల్గొన్నారు.

విలీన గ్రామాల్లో చైర్మన్ కొండల్‌రెడ్డి పర్యటన


సిబ్బందితో మాట్లాడుతున్న చైర్మన్ కొండల్‌రెడ్డి

పోచారం: పోచారం మున్సిపాలిటీలో ఇటీవల విలీనమైన గ్రామాల్లో మున్సిపల్ చైర్మన్ కొండల్‌రెడ్డి బుధవారం పర్యటించారు. ఇందులో భాగంగా చౌదరిగూడ, వెంకటాపూర్, కొర్రెముల వార్డుల్లోని డంపింగ్ యార్డులు పరిశీలించడంతో పాటు జోడిమెట్ల చౌరస్తా వద్ద చేపట్టాల్సిన సుందరీకరణ పనులను గురించి అధికారులతో చర్చించారు. పారిశుద్ధ్య కార్మికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో కమిషనర్ వీరారెడ్డి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ వాణి, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

పేద విద్యార్థినులపై ఆర్థిక భారం పడొద్దని...


బస్ పాసులు అందజేస్తున్న చైర్ పర్సన్ పావనీజంగయ్య, దేవేందర్‌ముదిరాజ్

ఘట్‌కేసర్: పట్టణంలోని జెడ్పీ బాలికల పాఠశాలలో చదువుకుంటున్న 60 మంది విద్యార్థినులకు మాజీ వార్డు సభ్యుడు దేవేందర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో బుధవారం ఉచితంగా ఆర్టీసీ బస్ పాసులను అందజేశారు. పాస్ దరఖాస్తు, లామినేషన్‌కు అయ్యే వ్యయం ఆయన చెల్లించాడు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ పావనీజంగయ్య మాట్లాడుతూ... పేద విద్యార్థులకు ఆర్థిక భారం పడొద్దని ఉచితంగా బస్ పాస్‌లు అందజేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో నేతలు ముత్యాలుయాదవ్, నాగరాజ్‌ముదిరాజ్, ఆంజనేయులు, సంజీవరెడ్డి, విద్యార్థినులు ఆర్టీసీ సిబ్బంది రాంచందర్‌యాదవ్ పాల్గొన్నారు.

హెచ్‌ఎండీఏ నర్సరీ స్థలం పరిశీలన


నర్సరీ స్థలాన్ని పరిశీలిస్తున్న హెచ్‌ఎండీఏ అధికారులు

ఘట్‌కేసర్: ఘట్‌కేసర్ సమీపంలోని ఓఆర్ఆర్ వద్ద ఖాళీగా ఉన్న హెచ్‌ఎండీఏ స్థలాన్ని హెచ్‌ఎండీఏ డీఈ జగన్, ఏఈ జీవన్‌రెడ్డి, ఫారెస్ట్ మేనేజర్ సునిత బుధవారం పరిశీలించారుద్దా స్థలంలో వాకింగ్ ట్రాక్‌ను ఏర్పాటు చేయాలని సీపీఎం ఆధ్వర్యంలో కమిషనర్ వినతి అందజేసిన నేపథ్యంలో ఆ స్థలాన్ని సందర్శించారు. ఘట్‌కేసర్ పోచారం మున్సిపాలిటీల మధ్య, జాతీయ రహదారికి సమీపంలో స్థలం ఉన్నందున వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా సీపీఎం నాయకులు అధికారులను కోరారు. కార్యక్రమంలో యాదయ్య, సబిత, బాబుచారి ఇతర నాయకులు ఉన్నారు.

పంట పొలాలను సందర్శించిన వ్యవసాయాధికారులు



మేడ్చల్‌రూరల్: మండలంలోని పలు గ్రామాల్లో వరి పంట పొలాలను బుధవారం మండల వ్యవసాయాధికారులు సందర్శించారు. ఈ సందర్భంగా వ్యవసాయాధికారి అర్చన రైతులకు పలు సూచనలు చేశారు. వరి పైరును కాండం కుళ్లు తెగులు, మెడ విరుపు, అగ్గి, కాటుక తెగులు వంటివి ఆశిస్తే పిచికారీ చేయాల్సిన మందులను రైతులకు వివరించారు. ఏఈఓ సుమిత, తేజస్విని, రైతులు పాల్గొన్నారు.

ఘట్‌కేసర్: ఎదులాబాద్, మాదారం, కొర్రెముల్, ప్రతాపసింగారంలోని పొలాల్లో వేసిన వరిపైరును మండల వ్యవసాయ అధికారి బాసిత్ రైతులతో కలిసి బుధవారం పరిశీలించారు. బ్యాక్టీరియా లీవ్ బ్లాట్, కాండం తొలిచే పురుగును గుర్తించారు. అనంతరం పురుగుల నివారణపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ తెగులు పూర్తిగా నివారించడానికి తొలి దశలో కాపర్ హైడ్రాక్సైడ్ 20 గ్రాములు, స్ట్రెప్టోమైసిన్ సల్ఫేట్ 0.4 గ్రాములు ఒక లీటర్ నీటిని కలిసి పిచకారి చేయాలన్నారు. అలాగే పొటాష్ ఎరువును ఎకరానికి 15–20 కిలోలు వేసుకోవాలన్నారు. ఏఈఓ జగదీశ్, మంజుల, రైతులు రాజిరెడ్డి, లింగం, శ్రావణ్, బాలరాజ్, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

రోడ్లకు ప్యాచ్‌వర్క్స్

బోడుప్పల్: రోడ్ల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు 18వ డివిజన్ కార్పొరేటర్ పులకండ్ల హేమలతారెడ్డి అన్నారు. డివిజన్ పరిధిలోని ఈస్ట్ హనుమాన్‌నగర్ కాలనీలో బుధవారం ప్యాచ్‌వర్క్స్ పనులకు ఆమె శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రజలకు మౌలిక వసతులైన తాగునీరు, రోడ్లు, పారిశుద్ధ్యం, విద్యుత్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీకి ప్రాధాన్యతను ఇచ్చి పనులు చేపడుతున్నామన్నారు. ఈస్ట్ హనుమాన్‌నగర్ కాలనీ అధ్యక్షులు పులకండ్ల జంగారెడ్డి, కాలనీవాసులు తిరునగరి ప్రమోద్‌కుమార్, దొంతి రమేష్‌కుమార్, గడ్డం నరేందర్‌కుమార్, పద్మ, ధనలక్ష్మి, సరస్వతి, సులోచన పాల్గొన్నారు.

రైతులందరికీ రుణమాఫీ తథ్యం

జిల్లా కో ఆపరేటివ్ ఆఫీసర్ వెంకట్‌రెడ్డి


సమావేశంలో పరస్పరం వాదించుకుంటున్న నాయకులు, రైతులు

ఘట్‌కేసర్: రైతు సేవా సహకార సంఘంలోని 1200 మంది రైతులకు రుణమాఫీ అందజేస్తామని జిల్లా కో ఆపరేటివ్ ఆఫీసర్ వెంకట్‌రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం పట్టణంలోని నారాయణ గార్డెన్‌లో రైతు సేవా సహకార సంఘం అధ్యక్షుడు రాంరెడ్డి అధ్యక్షతన జరిగిన 48వ వార్షిక నివేదిక సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, జడ్పీ మాజీ చైర్మన్ శరత్‌చంద్రారెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షుడు వజ్రేశ్‌యాదవ్‌తోకలసి ఆయన మాట్లాడుతూ... సంఘం ఆడిట్ జరుగుతున్నదని, జాప్యం జరిగిన రైతులందరికీ రుణమాఫీ అందుతున్నారు. చైర్మన్ రాంరెడ్డి మాట్లాడుతుండగా అందరికీ రుణమాఫీ కాలేదని రైతులు, బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు నిలదీయడంతో పీఎం నరేంద్రమోదీ రూ. 15 లక్షలు ఇస్తానన్నారు... ఎందుకు ఇవ్వలేదు... కేసీఆర్ ప్రభుత్వం రుణమాఫీ హామీ చేయలేదు కదా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ నాయకుల మధ్య తోపులాట వరకు వెళ్లింది. ఇన్‌స్పెక్టర్ సైదులు, పోలీసులు ఇరువర్గాల నాయకులకు నచ్చచెప్పారు.

బీజేపీ, బీఆర్ఎస్ నాయకుల బాహాబాహీ...

రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను గాలి కొదిలి కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు పరస్పరం విమర్శించుకున్నారు. ఈ క్రమంలో కొందరు రైతులు సమావేశం హాల్ నుంచి భోజనం చేసేందుకు వెళ్లిపోయారు. సుమారు రెండేళ్లుగా ఇదే తంతు సాగుతుండటంతో రైతులు ఉసూరుమంటు వెళ్లిపోయారు. ముఖ్య అతిథిగా హాజరు కావడానికి వచ్చిన మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ వచ్చేలోపు సమావేశం ముగిసింది. అనంతరం ఎంపీ ఈటల మాట్లాడుతూ... రైతుల సమావేశానికి పోలీసులు, ప్రత్యేక పోలీస్ దళం అవసరం లేదని, రైతులు తీవ్రవాదులు కాదన్నారు. బేషరతుగా రైతులు, కౌలు రైతుల రుణమాఫీ చేయాలని, రైతులకు నెలకు రూ. 1000ల చొప్పు ఏడాదికి రూ. 12 వేలు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పావనీజంగయ్య, ఎండీ రాహుల్‌రాజ్, సంఘం వైస్ చైర్మన్ అనంతరెడ్డి, డైరెక్టర్లు లక్ష్మారెడ్డి, పోచిరెడ్డి, స్రవంతి కృష్ణారెడ్డి, ధర్మారెడ్డి, ఉదయ్‌కుమార్‌రెడ్డి, రమేశ్, వెంకటేశ్, బాల్‌రాజ్, లక్ష్మమ్మ, రామకృష్ణారెడ్డి, మహేందర్, మాజీ ఎంపీపీలు శ్రీనివాస్‌గౌడ్, సుదర్శన్‌రెడ్డి, రైతులు మహిపాల్‌రెడ్డి, రాజేశ్, ముత్యాలు, రాధాకృష్ణ, రాజశేఖర్‌రెడ్డి, సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పండిట్ దీన్‌దయాళ్‌కు నివాళి


నివాళులర్పిస్తున్న ఎంపీ ఈటల

మేడ్చల్‌రూరల్: ఏకాత్మ మానవతావాద సిద్ధాంతకర్త పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ అని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. దీన్‌దయాళ్ జయంతి సందర్భంగా గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధి మైసమ్మగూడలో బీజేపీ నాయకులు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొని పలువురికి సభ్యత్వం అందజేశారు. పార్టీ మేడ్చల్ రూరల్ జిల్లా అధ్యక్షుడు విక్రంరెడ్డి, నియోజకవర్గ కన్వీనర్ మోహన్‌రెడ్డి, మున్సిపల్ అధ్యక్షుడు శ్రీనివాస్ ముదిరాజ్, కౌన్సిలర్లు మల్లికార్జున్ ముదిరాజ్, సరస్వతి, హంసరాణి, నాయకులు అర్జున్, కృష్ణాగౌడ్, రాఘవరెడ్డి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మీనర్సింహ స్వామి సేవలో ఎమ్మెల్యే మల్లారెడ్డి

మేడ్చల్‌రూరల్: యాదాద్రి లక్ష్మీ నర్సింహ స్వామిని బుధవారం మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు దర్శించుకున్నారు. ఎమ్మెల్యేకు ఆలయ అర్చకులు స్వాగతం పలికారు. అనంతరం మల్లారెడ్డి భార్య, నాయకులతో కలిసి స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలంతా సంతోషంగా ఉండాలని స్వామి వారిని వేడుకున్నట్లు ఈ సందర్భంగా మల్లారెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో మేడ్చల్ మున్సిపల్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు భాస్కర్‌యాదవ్, మండలాధ్యక్షుడు దయానంద్ యాదవ్, నాయకులు రాజమల్లారెడ్డి, భాగ్యారెడ్డి, ఒగ్గు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

గడువులోగా బీజేపీ సభ్యత్వ నమోదును పూర్తి చేయాలి

- మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్


ఎన్‌ఎఫ్‌సీనగర్‌లో బీజేపీ సభ్యత్వాన్ని అందజేస్తున్న ఎంపీ ఈటల రాజేందర్

ఘట్‌కేసర్: నిర్ణీత గడువులోగా బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పూర్తి చేయాలని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. బుధవారం పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతిని పురస్కరించుకొని పట్టణంలోని ఎన్‌ఎఫ్‌సీనగర్‌లో బుధవారం బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముఖ్య అతిథిగా ఎంపీ ఈటల పలువురికి సభ్యత్వాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ... రికార్డు స్థాయిలో సభ్యత్వం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శోభారాణి, సుదర్శన్‌రెడ్డి, నాయకులు దామోదర్ రెడ్డి, మహిపాల్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, వీరేశ్, నరసింహారెడ్డి, మాధవి, మమతాశర్మ, ఆంజనేయులుగౌడ్, పద్మ తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛతలో అందరూ భాగస్వామ్యం కావాలి


ఆర్‌జీకే కాలనీలో స్వచ్ఛత కార్యక్రమంలో పాల్గొన్న చైర్‌పర్సన్ ప్రణీతాగౌడ్



ఘట్‌కేసర్‌లో ర్యాలీని ప్రారంభిస్తున్న చైర్ పర్సన్ పావనీజంగయ్య

కీసర: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలనే లక్ష్యంతో నిర్వహిస్తున్న స్వచ్ఛత హీ సేవాకార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని దమ్మాయిగూడ మున్సిపల్ చైర్‌పర్సన్ వసుపతి ప్రణీతాశ్రీకాంత్‌గౌడ్ అన్నారు. బుధవారం స్వచ్ఛత హీ సేవా 2024 కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ పరిధిలోని అహ్మద్‌గూడలోని ఆర్‌జీకే కాలనీలో 1, 2వ వార్డుల పరిధిలోని పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ... వ్యక్తిగత పరిశుభ్రతతోపాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే ఎలాంటి రోగాలు దరిచేరవన్నారు. తమ ఇళ్లల్లో రోజూ తడి చెత్త పొడిచెత్త వేరుచేసి, మున్సిపల్ ఆధ్వర్యంలో ఇంటింటికీ వచ్చే చెత్త ఆటోలకు అందజేయాలన్నారు. మున్సిపల్ కమిషనర్ నాగమణి, కౌన్సిలర్లు నానునాయక్, నాగయపల్లి సుజాత శ్రీనివాస్, కాలనీ నేతలు శ్రీనివాస్‌గౌడ్, మేనేజర్ వెంకటేషం, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ప్రభు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

ఘట్‌కేసర్‌లో ర్యాలీ...

ఘట్‌కేసర్: పట్టణంలో బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థినులు 'స్వచ్ఛత హీ సేవా–2024' ర్యాలీ బుధవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్ పావనీజంగయ్య కమిషనర్ సాబేర్ అలీతో కలిసి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థునులకు తడి పొడి చెత్త, ఇంటి పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఇంటిలోని చెత్తను వేరు చేసి చెత్తను సేకరించే వాహనంలో వేయాలని తల్లితండ్రులకు తెలపాలని సూచించారు. కార్యక్రమంలో నేతలు ముత్యాలు యాదవ్, నాగరాజుముదిరాజ్, సంజీవరెడ్డి, సిరాజ్, దేవేందర్‌ముదిరాజ్, మల్లారెడ్డి, సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీను పాల్గొన్నారు.

ఫార్మసిస్టుల సేవలు అమూల్యం



ఘట్‌కేసర్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

ఘట్‌కేసర్: ఫార్మసిస్టుల సేవలు వెలకట్టలేనివని సంస్కృతి విద్యాసంస్థల డైరెక్టర్ మల్లాది రమకాంత్‌రెడ్డి అన్నారు. ప్రపంచ ఫార్మసిస్టుల వారోత్సవంలో భాగంగా పట్టణంలో బుధవారం ర్యాలీ, కళాశాలలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ... ఆరోగ్య సంరక్షణలో ఫార్మసిస్టులు కీలక పాత్ర పోషిస్తారన్నారు. ఫార్మసీ ప్రిన్సిపాల్ కె.శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ... పేదలకు మెరుగైన సేవలు అందించడానికి ముందుకు రావాలని, సామాన్యులకు నాణ్యమైన ఔషధాలు తక్కువ ధరలో అందించాలని ఫార్మసిస్టులను కోరారు. అనంతరం కళాశాలలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జానకీరాములు, పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ శివకేశవారెడ్డి, హెచ్‌ఓడీలు సుధాకర్, నాగశ్రీ, ఉమరాణి, ఫార్మసీ విద్యార్థులు పాల్గొన్నారు.

మోదీ పాలనలో దేశం సుభిక్షం

నాగారం మున్సిపల్ చైర్మన్ చంద్రారెడ్డి


నాగారంలో బీజేపీ సభ్యత్వ నమోదులో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ చంద్రారెడ్డి

కీసర: ప్రధాని నరేంద్రమోదీ పాలనలో దేశ పేదలకు ఎంతో మేలు జరుగుతున్నదని నాగారం మున్సిపల్ చైర్మన్ కొౌకుట్ల చంద్రారెడ్డి అన్నారు. బుధవారం నాగారం, అహ్మద్‌గూడలో నిర్వహించిన బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ... బీజేపీ పట్ల అన్ని వర్గాల ప్రజలు ఆకర్షితులై పెద్ద ఎత్తున పార్టీ సభ్యత్వాన్ని తీసుకునేందుకు ముందుకు వస్తున్నారన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాల పాలనను చూసిన ప్రజలు పేదలకు మేలు జరగలాంటే ఇక బీజేపీతోనే సాధ్యం అవుతందని నమ్ముతున్నారన్నారు. రానున్న రోజుల్లో ఏ ఎన్నికలు జరిగినా ప్రజలు బీజేపీకి పట్టం కట్టడం ఖాయమన్నారు. బీజేపీ నేతలు, నాయకులు నిరంతరం ప్రజల మధ్యే ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆయన సూచించారు. అంతకుముందు పండిత్ దీన దయాల్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా సేవా పక్షం ఆధ్వర్యంలో అహ్మద్‌గూడలోని నరేంద్రమోదీ శక్తి కేంద్రంలో బీజేపీ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. కీసరలో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. బీజేపీ రాష్ట్ర మహిళా మోర్చా నాయకురాలు విజయలక్ష్మి, నేతలు విక్రంసింగ్, గాలి సంపత్ యాదవ్, రవీందర్‌రెడ్డి, కిషన్‌సింగ్, బండారి శ్రీనివాస్‌రెడ్డి, ఆంజనేయులు, మచ్చాని కృష్ణా యాదవ్, కుంటోల రవి, రాజశేఖర్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, సంధ్యాసింగ్, లతాబాయ్, పవన్‌సింగ్, కిరన్‌కుమార్, అప్పారావు, రఘునాథ్‌సింగ్, హరినాథ్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

పోరాటాలతోనే గిరిజన సమస్యల పరిష్కారం

- సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు తోటపల్లి శంకర్


మాట్లాడుతున్న తోటపల్లి శంకర్

జవహర్‌నగర్: పోరాటాలతోనే గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం అవుతాయని, గిరిజన సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించే బతుకమ్మ ఉత్సవాలను జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా కార్యకవర్గ సభ్యుడు తోటపల్లి శంకర్ పిలుపునిచ్చారు. గిరిజన సమాఖ్య మేడ్చల్ జిల్లా అధ్యక్షురాలు శ్యామల లత ఆధ్వర్యంలో అక్టోబర్ 6న నిర్వహించే బతుకమ్మ ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరుతూ బుధవారం జవహర్‌నగర్ జవహర్‌నగర్ దళిత భవన్‌లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ... సాంస్కృతిక పోరాటంలో భాగంగా గిరిజన సమాఖ్య ఆధ్వర్యంలో అక్టోబర్ 6న బతుకమ్మ ఉత్సవాలను నిర్వహిస్తున్నామన్నారు. గిరిజన మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

రోడ్డు ప్రమాదంలో మాజీ ఉపసర్పంచ్ మృతి



అమరేందర్‌రెడ్డి (ఫైల్), ఆందోళన చేస్తున్న నాయకులు

జవహర్‌నగర్: జవహర్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మాజీ ఉపసర్పంచ్ కందాడి అమరేందర్‌రెడ్డి మరణించారు. పోలీసుల సమాచారం మేరకు... కీసర మండలం తిమ్మాయిపల్లి గ్రామానికి చెందిన అమరేందర్‌రెడ్డి తన యాక్టివా వాహనంపై నగరానికి వెళ్తున్నారు. జవహర్‌నగర్ డంపింగ్‌యార్డ్ సమీపాన ప్రధాన రహదారిపై పెద్ద ఎత్తున నీరు ప్రవహిస్తుడంతో తిరిగి ఇంటికి వెళ్తున్న క్రమంలో బైక్ అదుపుతప్పి కిందపడిపోయారు. అదే సమయంలో ఓ డీసీఎం వాహనం వేగంగా వచ్చి అమరేందర్‌రెడ్డి తలపై నుంచి వెళ్లిపోయింది. దీంతో అమరేందర్ అక్కడికక్కడే మృతిచెందారు. ఇదిలా ఉండగా తిమ్మాయిపల్లి గ్రామస్తులు, స్థానికులు, వివిధ పార్టీల నాయకులు అమరేందర్ మృతదేహాన్ని రాంకీ సంస్థ డంపింగ్ యార్డ్ కార్యాలయానికి తరలించి నిరసన వ్యక్తం చేశారు. అక్కడే ఉన్న ఫర్నిచర్, అద్దాలు, పూలమొక్కలను ధ్వంసం చేశారు. అమరేందర్‌రెడ్డి మృతదేహంతో డంపింగ్‌యార్డ్‌లో ధర్నా చేస్తున్న విషయాన్ని తెలుసుకున్న కీసర ఆర్డీవో వెంకట ఉపేందర్‌రెడ్డి, కాప్రా తహసీల్దార్ సుచరిత, కుషాయిగూడ ఏసీపీ మహేష్, జవహర్‌నగర్ ఇన్‌స్పెక్టర్ నాగరాజు ఘటన స్థలానికి చేరుకుని ఆందోళన కారులను సముదాయించారు. బాధిత కుటుంబానికి రాంకీ యాజమాన్యం రూ. 10 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించింది.

పారిశుద్ధ్య కార్మికులకు ఉచిత వైద్య శిబిరం

బోడుప్పల్: స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో భాగంగా బుధవారం 28వ డివిజన్‌లో పారిశుద్ధ్య కార్మికులకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. షుగర్, బీపీతో పాటు సాధారణ వైద్యపరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ రామలింగం మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ ఆరోగ్యవంతమైన జీవితం గడిపేందుకు కృషి చేయాలన్నారు. ప్లాస్టిక్ వాడకూడదని, వాటి స్థానంలో చేతి సంచులను వాడాలని మార్కెట్ స్థలాలు, షాపుల్లో అవగాహన కల్పించారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్లు నారాయణరెడ్డి, కమలాకర్, హెల్త్ అసిస్టెంట్ వినోద్, స్వచ్ఛ భారత్ మిషన్ కో– ఆర్డినేటర్లు మల్లేష్, మహేందర్ పాల్గొన్నారు.

డ్రగ్స్ వినియోగంతో జీవితం అంధకారం


అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న నార్కోటిక్స్ బ్యూరో డీఎస్‌పీ సుబ్బిరామ్‌రెడ్డి

పోచారం: సమాజంలో ఎంతో మంది డ్రగ్స్‌కు బానిసలవుతున్నారని తెలంగాణ నార్కోటిక్స్ బ్యూరో డీఎస్‌పీ కె.సుబ్బిరామ్‌రెడ్డి అన్నారు. బుధవారం చౌదరిగూడలోని నల్ల నర్సింహారెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో డ్రగ్స్ దుర్వినియోగం, సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాన్ని నార్కోటిక్స్ బ్యూరోతో కలిసి నిర్వహించారు. కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుబ్బిరామ్‌రెడ్డి మాట్లాడుతూ... విద్యార్థులు డ్రగ్స్ వినియోగానికి అలవాటుపడి జీవితాన్ని అంధకారం చేసుకోవద్దని హితవు పలికారు. ఇష్టంతో కష్టపడి చదువుకొని జీవితంలో స్థిరపడాలన్నారు. రోజురోజుకీ పెరిగిపోతున్న సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. అనంతరం విద్యార్థులచే గౌరవ అతిథిగా పాల్గొన్న పోలీస్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావు ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ సీవీ కృష్ణారెడ్డి, ఇన్‌స్పెక్టర్ పవన్‌కుమార్, వివిధ విభాగాల డీన్లు, హెచ్‌ఓడీలు, టీపీఓ కే.శ్రీకాంత్, యాంటీ డ్రగ్ కమిటీ కన్వీనర్ డాక్టర్ ఇ.చంద్రశేఖర్, విద్యార్థినీవిద్యార్థులు పాల్గొన్నారు.

2 వరకు 'వయో వృద్ధుల' వారోత్సవాలు


పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న అధికారులు

సాక్షి, సిటీబ్యూరో: అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకొని గాంధీ జయంతి రోజైన అక్టోబర్ 2 వరకు వయోవృద్ధుల దినోత్సవ వారోత్సవాలను నిర్వహించనున్నట్లు జిల్లా సంక్షేమ అధికారి ఎం.కృష్ణారెడ్డి తెలిపారు. బుధవారం మేడ్చల్ కలెక్టరేట్‌లో వయోవృద్ధుల దినోత్సవ వారోత్సవాలను ఆయన ప్రారంభించారు. సీనియర్ సిటిజన్‌లతో ఆయన ప్రతిజ్ఞ చేయించి, పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ... ఈ నెల 26 న వృద్ధాశ్రమాలలోని వయోవృద్ధుల క్రీడా, సాంస్కృతిక కార్యక్రమాలు, 27న వాకథాన్, 28న తల్లిదండ్రుల పోషణ, సంక్షేమ చట్టం, ఆరోగ్య సంరక్షణపై అవగాహన సమావేశాలు నిర్వహిస్తామన్నారు. 29న పంచాయతీ సెక్రటరీలకు తల్లిదండ్రుల పోషణ, సంరక్షణ చట్టం అవగాహన కార్యక్రమాలతోపాటు ఎల్డర్ లైన్ టోల్ ఫ్రీ నంబర్ 14567పై సదస్సు ఏర్పాటు చేస్తామన్నారు. 30న అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలల్లో గ్రాండ్ పేరెంట్స్ డే నిర్వహిస్తామన్నారు. అక్టోబర్ 1, 2వ తేదీల్లో కార్యక్రమాలు ముగుస్తాయన్నారు. జిల్లా విద్యా అధికారి విజయకుమారి, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టరు రఘునాథ్‌స్వామి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సాంబశివరావు, జిల్లా పౌర సరఫరాల అధికారి పద్మ, జిల్లా వయోవృద్ధుల కమిటీ ప్రెసిడెంట్ డాక్టర్ నాగేశ్వరరావు, కమిటీ సభ్యులు వివిధ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.